A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 42 బుధవారం 09 08-2023 ఆగస్టు పేజీలు 4. వెల :4 /

# తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులందరికీ ఆదుకుంటాం.

## -సీఎం జగన్

ఆంధ్ర ప్రగతి కోనసీమ జిల్లా ఆగస్టు 8:
వరద ముంపును ఎదుర్కొనేలా రూ.150 కోట్లతో లంక గ్రామాల్లో రక్షణ గోడ నిర్మిస్తాం.
పేదలకు సాయంలో వెనుకడుగు వేయకండి..
తక్కువ స్థాయిలో నష్టం జరిగినా రూ.10 వేలు ఇవ్వాల్సిందే.. అధికారులకు సీఎం దిశానిర్దేశం.
"రైతులకు ఏ సీజన్‌లో పంట నష్టం జరిగితే అదే సీజన్‌లో పరిహారం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మనది" అని సీఎం జగన్ పేర్కొన్నారు. గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు రోజుల పర్యటనలో భాగంగా సీఎం జగన్ కోనసీమ జిల్లాలో పర్యటిస్తున్నారు. గురజపులంక, కూనలంక గ్రామాల్లో వరద బాధితులను సీఎం జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడా గమనించాలని కోరారు. గతంలో పేపర్లో ఫొటోలు వస్తే చాలు అనుకునేవారు.. కానీ ఇప్పుడు ఇలా కాదు, వారం రోజులు జిల్లా కలెక్టర్లకు సమయం ఇచ్చామని, వరద బాధితులందరికీ సాయం అందించాలని ఆదేశించామని చెప్పారు. నేనే స్వయంగా వచ్చి వరద బాధితులను కలుస్తా అని చెప్పానని, రెండు రోజులుగా వరద బాధితులతో మాట్లాడుతున్నానని సీఎం పేర్కొన్నారు.

**రైతుల పేరు, విస్తీర్ణం, పంట నష్టం వివరాలు ఆర్బీకే రికార్డుల్లో పొందుపరుస్తాం.**

పేదలకు సహాయం అందించే విషయంలో వెనుకడుగు వేయకూడదని, తక్కువ డ్యామేజీ జరిగినా రూ.10 వేలు ఇవ్వాల్సిందేనని కలెక్టర్లను ఆదేశించినట్లు సీఎం వివరించారు. ప్రతి గ్రామంలో విలేజీ క్లినిక్‌తో ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నామని సీఎం జగన్ చెప్పారు. పేరు, విస్తీర్ణం, పంట నష్టం వివరాలు ఆర్బీకేల్లో పొందుపరుస్తామన్నారు. ఎవరి పేరు అయినా మిస్ అయితే ఆర్బీకేల్లో ఫిర్యాదు చేయండని సూచించారు.

**రూ.150 కోట్లతో లంక గ్రామాల్లో రక్షణ గోడ నిర్మాణం**

లంక గ్రామాల ప్రజలను వరద ముప్పు నుంచి రక్షించేందుకు రూ.150 కోట్లతో రివెట్‌మెంట్ వాల్ నిర్మాణం చేపడుతున్నట్లు సీఎం జగన్ చెప్పారు. వెంటనే ప్రతిపాదనలు రూపొందించాలని ఇంజినీర్లను సీఎం జగన్ ఆదేశించారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి మధ్య మార్పును



గమనించాలని సీఎం కోరారు. ఈ నాలుగేళ్లలో ఇటువంటి ఏ ఘటన జరిగినా కూడా కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చి వారి చేతుల్లో డబ్బులు పెట్టానని,. గతంలో లేని గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థను గ్రామ స్థాయిలోకి తీసుకువచ్చానని అన్నారు. కలెక్టర్లకు, అధికారులకు సమయం ఇచ్చి ప్రతి గ్రామంలో యాక్టివేట్ చేశానని చెప్పారు. "నష్టపోయిన ఏ ఒక్కరూ కూడా మిగిలిపోకూడదు, నాకు సహాయం అందలేదన్న మాట రాకూడదన నేనే వస్తాను. గ్రామాల్లో ఏ ఒక్కరూ కూడా మా కలెక్టర్ సరిగ్గా పని చేయకూడదన్న మాట వినపడకూడదని చెప్పాను. ఇప్పుడు ఏ గ్రామానికి వెళ్లినా మాకు సహాయం అందింది నిత్యావసరాలు అందించారని అధికారులు బాగా పని చేస్తున్నారని చెబుతున్నారు" అని సీఎం జగన్ చెప్పారు

# 'ఇండియా' కూటమి సెమీఫైనల్స్‌లోనే ఓడిపోయింది

## -: ప్రధాని మోదీ ఎద్దేవా



విపక్ష కూటమి ఇండియా పై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి విమర్శనాస్త్రాలు సంధించారు. అవినీతి, అవకాశవాద రాజకీయాలు, కుటుంబ పాలన నుంచి దేశానికి విముక్తి లభించాలని పేర్కొన్నారు. నిన్న రాజ్యసభలో విపక్ష ఇండియా కూటమికి సెమీఫైనల్స్ ఎదురయ్యాయని వెల్లడించారు. కానీ ఇండియా కూటమి సెమీఫైనల్స్ లోనే ఓడిపోయిందని మోదీ ఎద్దేవా చేశారు. సామాజిక న్యాయంపై మాట్లాడే అర్హత విపక్షాలకు లేదని స్పష్టం చేశారు ఇండియా కూటమి వల్లే సామాజిక న్యాయానికి నష్టం వాటిల్లుతోందని అన్నారు.

# సిరిసిల్ల జిల్లాలో కెటిఆర్ పర్యటన

## - పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



రాజన్న సిరిసిల్ల,అగస్టు8 ): జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి కేటీఆర్ వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. వేములవాడ ఏరియా దవాఖాన సమీపంలో గోశాల ఆవరణలో రూ.31 లక్షలతో ఏర్పాటు చేసిన బయోగ్యాస్ ప్లాంటును ప్రారంభించారు. మహాలక్ష్మి అమ్మవారి ఆలయం సమీపంలో మిషన్ భగీరథ, మూల వాగు వద్ద అత్యాధునిక హంగులతో ఏర్పాటుచేసిన వాకింగ్ ట్రాక్‌ను, శ్యామకుంట జంక్షన్ వద్ద కూరగాయల మార్కెట్‌ను ప్రారంభిస్తారు.బద్ది పోచమ్మ ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. భక్తుల సౌకర్యార్థం 100 గదుల కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిపూజ చేస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ బంధు పథకంలో భాగంగా 600 మందికి చెక్కులను పంపిణీ చేస్తారు.

# సినిమా పరిశ్రమ పిచ్చుకనా?

## చిరంజీవికి బొత్స సత్యనారాయణ ప్రశ్న



ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత టీడీపీ అధినేత చంద్రబాబుకు లేదని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... అధికారంలో ఉన్న 14 ఏళ్లు ఆయన ఏం చేశారని నిలదీశారు. పోలవరం ప్రాజెక్టుపై టీడీపీ అధినేత మాట్లాడేవన్నీ అబద్ధాలేనన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి పోలవరం ప్రాజెక్టు పనులను ప్రారంభించారని, ఇప్పుడు ఆయన కొడుకు జగన్ పూర్తి చేస్తున్నారన్నారు. రైతులకు రావాల్సిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని చంద్రబాబు తాకట్టు పెట్టారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయనకు రెస్ట్ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధమయ్యారన్నారు.పుంగనూరు ఘటన చంద్రబాబు ప్రోద్బలంతోనే జరిగిందని ఆరోపించారు. తుపాకులు, కత్తులు ఎక్కడి నుండి వచ్చాయో చెప్పాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని ఆయన కుట్రలు చేశారన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ వారాహి యాత్రను తాము అడ్డుకోమని, కానీ ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే తాము ఊరుకునేది లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా యాత్రలు చేయవచ్చునని చెప్పారు. విశాఖలో పవన్ వారాహి యాత్రపై దేశమంతా చర్చ జరుగుతుందని చెబుతున్నారని, పుంగనూరు మాదిరి విధ్వంసం చేయాలని చూస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రతి సమస్యపై ప్రభుత్వం స్పందిస్తుందన్నారు.

మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలపై కూడా బొత్స స్పందించారు. సినిమా పరిశ్రమ ఓ పిచ్చుకనా? చిరంజీవి చెప్పాలన్నారు. ఏ ఉద్దేశంతో చిరంజీవి అలా మాట్లాడారో తెలియదన్నారు. చిరంజీవి ఎందుకు వ్యాఖ్యలు చేశారో చెప్పాలన్నారు. ఆయన వ్యాఖ్యలు చూశాక పూర్తిస్థాయిలో స్పందిస్తానని చెప్పారు.

# ఆరు దశాబ్దాల కల.. సాకారమయ్యేలా..

## -పారుమంచాల ఇసుక వాగుపై రూ.5కోట్లతో వంతెన నిర్మాణం.

## -శంకుస్థాపన చేసిన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్.

## -సీఎం జగన్, మంత్రి బుగ్గన, ఈవో ధర్మారెడ్డి, ఎమ్మెల్యే ఆర్థర్ ల చొరవకు 10 గ్రామాల ప్రజల హర్షం.

ఆంధ్ర ప్రగతి పారు మంచాల ఆగస్టు 8:
పారుమంచాల, నంద్యాల జిల్లా, 08బీ 6 దశాబ్దాల సమస్య తొలగిపోయే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. నంద్యాల జిల్లా పారుమంచాల గ్రామంలో ఇసుక వాగుపై రూ.5 కోట్లతో వంతెన నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది. చిన్నపాటి వర్షానికి చుట్టుపక్కల 10 గ్రామాలు స్తంభించిపోయే సమస్యకు పరిష్కారంగా ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ చేతుల మీదుగా హైలెవల్ వంతెనకు శంకుస్థాపన జరిగింది. ఎం.డీ.ఆర్ ప్లాన్ నిధుల ద్వారా కె.జి రోడ్డు నుండి పారుమంచాల రహదారి నందు ఈ బ్రిడ్జి ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. ఎన్నో ఏళ్లుగా స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను పారుమంచాల గ్రామవాసి , టీటీడీ ఈవో ధర్మారెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లడం..వెంటనే స్పందించడం..ఇసుక వాగు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగింది. ఇప్పటికే మంజూరైన నిధులకు టెండర్లు ముగియడంతో మంగళవారం ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ చేతులమీదుగా భూమి పూజ నిర్వహించారు. అరవై ఏళ్ల క్రితం నుంచి వాగుపై వంతెన లేక వర్షాకాలంలో పడే తమ కష్టాలను గుర్తించి వంతెనకు మోక్షం కలిగించడం పట్ల పారుమంచాల, తూడిచెర్ల,వాడాల, మద్దూరు,రేగడగూడూరు, వేల్పనూరు, వెలుగోడు గ్రామాల ప్రజలు , ప్రయాణీకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు శాసన సభ్యులు తొగురు ఆర్థర్, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, టీటీడీ ఈవో ధర్మారెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ యర్రబోతుల పాపిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ తదితరులు పాల్గొన్నారు



# వి ఆర్ ఏ లను రెగ్యులర్ చేయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 8:
వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారికి వీఆర్వోలుగా ప్రమోషన్లు ఇవ్వాలని ఎపి గ్రామరెవెన్యూ సహయాకుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టిన నిరాహార దీక్షలు మంగళవారం నాటికి రెండవ రోజుకు చేరుకున్నాయి.నిరాహార దీక్షలను ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం, నిర్మలమ్మ ప్రారంభించారు. ఈ నిరాహార దీక్షలకు వి ఆర్ ఏ ల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేష్, భూపాల్ అధ్యక్ష తనజరిగిన నిరాహార దీక్షలకు ముఖ్య అతిథులుగా సీఐటీయూ జల్లా ప్రధాన కార్యదర్శి ఏ . నాగరాజు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ, బాల వెంకట్ ఏపీ అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శ ఎం. నిర్మలమ్మ లు పాల్గొని మాట్లాడుతూ వీఆర్ఏల కు పే స్కేల్ అమలు చేయాలని నామినేలుగా పనిచేస్తున్న వారందని వి ఆర్ ఒ లుగా నియమించాలని అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలని



అధికారుల రాజకీయ వేధింపులు ఆపాలని అక్రమ తొలగింపులు చేయరాదని డిమాండ్ చేస్తూ వీఆర్ఏలు చేస్తున్న పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ భవిష్యత్ జరగబోయే ప్రత్యక్ష ఆందోళనకు సిఐటియు ముందుండి పోరాటం నిర్వహిస్తామని అన్నారు.అందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు హెచ్చరించారు. ఈ రెండవ రోజు నిరాహార దీక్షలకు ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసులు, మహేష్, సలాం, అబ్దుల్, గఫూర్, భాష,మలీ, రమణల నాయకత్వంలో జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుండి 200 మంది వీఆర్ఏలు పాల్గొన్నారు. ఈ నిరాహార దీక్షలకు ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్, సహాయ కార్యదర్శి టి రామచంద్రుడు పాల్గొని మాట్లాడుతూ వీఆర్ఏలు చేస్తున్న న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# పంట కోత ప్రయోగాలపై శిక్షణా కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 8: 2023 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి పంట కొత్త ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించామని నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు తెలిపారు. నంద్యాల మండలములోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయము నందు మంగళవారము మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు మరియు ఏఎస్ఓ ప్రహ్లాద వారి ఆధ్వర్యములో మండలములోని ఏ ఈ ఓ మరియు ఎంపీఈఓ లకు పంట కోత ప్రయోగాల పై శిక్షణా కార్యక్రమము ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమము లో బాగంగా నంద్యాల జిల్లాలో ఖరీఫ్ 2023 కాలానికి సంబంధించి పిఎం ఎఫ్బి వై క్రింద వరి పంట గ్రామ యూనిట్ గా, మొక్కజొన్న, మిరప, కంది మరియు మినుము పంటలు మండల యూనిట్ గా మరియు జొన్న, సజ్జలు, కొర్ర లు



జిల్లా యూనిట్ గా ఎంపిక చేయడము జరిగినది అలాగే వాతావరణ ఆధారిత భీమా క్రింద నంద్యాల జిల్లాలో అరటి, ప్రత్తి మరియు వేరుశనగ పంటలను ఎంపిక చేయడం జరిగిందని తెలియ జేశారు. అలాగే పంట కోత ప్రయోగాలు ఉల్లి పంటను 2ꙇ2 మీటర్లలో, ఆముదము, కంది, నువ్వులు మరియు ప్రత్తి పంటల్లో 10ꙇ10 మీటర్లలో మిగతా వరి, శనగ ఇతర పంటలను 5ꙇ5 మీటర్లలో చేయాలని తెలియజేశారు.ఈ ఖరీఫ్ కాలానికి సాధారణ పంట కోత ప్రయోగాలకు మరియు పి ఎం ఎఫ్ ఈ వై కి వేరు వేరుగా అప్లికేషన్ లు ఇవ్వడం జరిగినదని తెలిపారు.అలాగే ప్రతి శుక్రవారము గ్రామాల వారీగా, పంటల వారీగా మరియు నీటి వసతి వారీగా పంటల వివరాలను ఇవ్వాలని ఆదేశించారు.అలాగే పంట కోత ప్రయోగాలు చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు మెలుకువలు తెలియజేశారు.ప్రతి రైతు భరోసా కేంద్రానికి పంట కోత ప్రయోగముల కిట్ ని ఇవ్వడం జరిగినదనీ ఎవరికైనా అందకపోతే సమాచారం ఇచ్చిన వెంటనే అందజేయగలమని తెలియజేశారు.ఈ శిక్షణా కార్యక్రమము లో మండలము లోని ఏ ఈ ఓ లు, ఎంపీఈవో లు పాల్గొన్నారు.

## టిడిపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలి. -భూమా

ఆంధ్ర ప్రగతి గోస్పాడు ఆగస్టు 8: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ప్రతి నాయకుడు కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని నంద్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం గోస్పాడు మండలంలోని యం కృష్ణాపురం గ్రామంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ స్థాయి సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూమా బ్రహ్మానందరెడ్డి హాజరయ్యారు. సమావేశానికి తెలుగుదేశం పార్టీ నంద్యాల నియోజకవర్గం %ాఎంవతీజవతీ% రవి గారు,మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇన్చార్జీలు,నంద్యాల, గోస్పాడు మండల



నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటినుంచే సమాయత్తం కావాలని తెలిపారు. టిడిపి గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త ఒక సైనికుడి లాగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టి పరిశీలకుడు రవి క్లస్టర్ల పనితీరుపై సమీక్ష జరిపినారు. గ్రామ ఇన్చార్జి ఉప్పలపాటి బాలీశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం అనంతరం విందు ఏర్పాటు చేశారు.

# పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడం దుర్మార్గం.

**-ప్రభుత్వ వైద్య కళాశాలలో సీట్లు అమ్ముకోవడం జగన్ ప్రభుత్వానికి చేతగానంతనానికి నిదర్శనం.**

**-నిర్ణయాన్ని ఉపసంహరించుకోకుంటే వైద్య విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం.**

**-జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించే రోజు దగ్గరలో ఉన్నాయి.**

**జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్ - కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు.**

ఆంధ్ర ప్రగతి కల్లూరు ఆగస్టు 8:
మంగళవారం నంద్యాల చెక్పోస్ట్ సమీపంలో దామోదర్ సంజీవయ్య భవనం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నందాల పార్లమెంటు జిల్లా డిసిసి అధ్యక్షులు జై లక్ష్మీనరసింహ యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలలో 50శాతం సీట్లను ప్రైవేటు మెడికల్ కాలేజీల తరహాలో బి,సి క్యాటగిరీగా విభజించి,బి కేటగిరి సీట్లను ఐదు సంవత్సరాలకు 60 లక్షలకు, సి క్యాటగిరి సీట్లను ఐదు సంవత్సరాలకు కోటి రూపాయలకి రాష్ట్ర ప్రభుత్వం అమ్మా లని నిర్ణయించడం ప్రతిభావంతులైన పేద విద్యార్థుల పాలిట శాపం అని కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు జై లక్ష్మీ నరసింహ యాదవ్ విమర్శిం చారు. శనివారం నంద్యాల కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వ నిర్ణయం వలన ప్రతిభావం తులైన అనేకమంది పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారన్నారు. కేవలం రూ.200 కోట్ల కోసం ప్రభుత్వమే విద్యా వ్యాపారిగా మారడం సమంజసం కాద న్నారు. ఇప్పటికే తెలంగాణా ప్రభుత్వం తెలంగాణాలో ఉన్న యం.బి.బి.యస్ సీట్లలో శాతం అన్ రిజర్వుడ్ సీట్లలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు పాల్గొనే అవకాశాన్ని రద్దు 15 చేస్తే దాని పూర్వాపరాలు పరిశీలించకుండ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా 15శాతం అన్ రిజర్వుడ్ సీట్లు ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకే అనే తప్పుడు నిర్ణయం తీసుకోవడం వలన తెలంగాణా నిర్ణయానికి పరోక్షంగా మద్దతు ఇచ్చినట్లయ్యిం దన్నారు. దీని వలన కనీసం 400 యం.బి.బి.యస్ సీట్లు ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు కోల్పోనున్నా రన్నారు.ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో నంద్యాల పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగలింగం కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు సంధ్య వెంకటేష్ పాణ్యం నియోజకవర్గం కోఆర్డినేషన్ సభ్యులు సాంబశివుడు.



# నా భూమి - నా దేశం పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 08:
ఆజాదీకా అమృత్ మహెూత్సవాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆగస్టు నెలలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనుంది. గతేడాది తిరంగ మహెూత్సవ్ నిర్వ హించింది. ఈ ఏడాది నేల పై దృష్టిసారించింది. ఉపాధిహామీ పథకం ఆధ్వర్యంలో నేలతల్లికి నమస్కారం- వీరులకు వందనం కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. ఈమేరకు ఆగస్టు 9 నుంచి 30 వరకు గ్రామ పంచాయతీల నుంచి దేశ రాజదాని వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తుంది.



ప్రతి పంచాయతీలో 75 మొక్కల చొప్పున నాటనున్నారు. వీటిని ఆటవీశాఖ నర్సరీల నుంచి తీసుకురానున్నారు. చెరువులు, కోనేర్లు, సాగునీటి కాలువలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద వేసి, నీళ్లు పోస్తారు. ఈ మేరకు ఒక్కో మొక్క కోసం రూ.79.20 వ్యయం చేయనున్నారు. ఈనెల 9 నాటికి ఈ ప్రక్రియ పూర్తిచేయాల్సి ఉంది. అనంతరం ఆయా ప్రాంతాల్లో సంబంధిత శిలాఫలకాలు పెడతారు. అందులో ప్రధాని, ముఖ్యమంత్రి సందేశాలు, అమరవీరులు, సైనికులు, విశ్రాంత సైనికుల పేర్లుంటాయి. ఒక్కో ఫలకానికి రూ.7.500 చొప్పున ఖర్చు పెడతారు. ఈ నిధులన్నింటినీ ఉపాధిహామీ పథకం నుంచి వెచ్చించనున్నారు.

మట్టి యాత్ర... ప్రతి గ్రామంలో మట్టి యాత్రలు చేయనున్నారు. మట్టితో ప్రమిదలు చేసి, అందులో దీపాలు వెలిగించి నేలతల్లి ఉపయోగాలను, కాపాడాల్సిన అవసరాన్ని తెలియజేస్తారు. స్వాతంత్ర్య సమరయోధులు, వీరుల త్యాగాలకు గుర్తుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

పంచాయతీలు, గ్రామస్థాయిలో సామూహిక కృతజ్ఞత సమర్పణ

ప్రతి ఊర్లో మట్టి సేకరించి, మండలాలకు అక్కడి నుంచి జిల్లా కేంద్రాలకు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఢిల్లీకి చేరుస్తారు.

జాతీయజెండా ఎగురవేసి, వందన సమర్పణ

జీవించి ఉన్న స్వాతంత్ర్య సమరయోధులు, మరణించిన వారి కుటుంబసభ్యులకు సత్కారాలురక్షణ, కేంద్ర సాయుధ దళాలు, రాష్ట్ర పోలీస్ దళాలకు చెందిన, పదవీ విరమణ చేసిన వ్యక్తులు, మరణించిన వారి కుటుంబ సభ్యులకు సన్మానాలు.

శాఖలవారీగా బాధ్యతలు

గ్రామస్థాయి నుంచి జిల్లా వరకు ఈ వేడుకలు చేపట్టేందుకు పంచాయతీలు, గృహనిర్మాణశాఖ, రేషన్ డిపోలు, పాఠశాలలు, కళాశాలలు, పోలీసుశాఖ, రవాణా శాఖలు సమన్వయం కానున్నాయి. ఈనెల 9 నుంచి 15 వరకు ప్రారంభ వేడుకలు, గ్రామాలు, చిన్న పట్టణాల్లో కార్యక్రమాల అమలు ౖ 16-20 మండలాలు, పురపాలికలు, కార్పొరేషన్లలో, 16-25 వరకు రాష్ట్ర స్థాయి ఉత్సవాలు ౖ 27, 28న దిల్లీకి మన ప్రతినిదులు 29, 30వ తేదీల్లో కర్తవ్యపద్, ముగింపు ఉత్సవాలు.

# సాగునీటి కోసం గళమెత్తిన రైతులు.

**కె.సి.కెనాల్, ఎస్ ఆర్ బి సి, తెలుగుగంగ, హంద్రీ-నీవా, గాలేరు -నగరి ఆయకట్లకు తక్షణమే నీటిని విడుదల చేయాలి.**

**-శ్రీశైలం రిజర్వాయర్ లో 875 అడుగుల పైననే విద్యుత్ ఉత్పత్తి చేపట్టాలి.**

**ఎ- రాయలసీమ సాగునీటి సాధన సమితి డిమాండ్.**

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం ఆగస్టు 8:
కె.సి.కెనాల్, ఎస్సార్ బీసీ తెలుగుగంగ, హంద్రీ-నీవా అసయకట్టుకు తక్షణమే నీటిని విడుదల చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాయలసీమ సాగునీటి సాధన సమితి పిలుపుమేరకు తరకివచ్చిన ఎస్సార్ బీసీ తెలుగుగంగ, కె.సి.కెనాల్ ఆయకట్టు రైతులతో కలిసి కె.సి.కెనాల్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ తిరుమలేశ్వరరెడ్డి, నంద్యాల జిల్లా రెవిన్యూ పరిపాలన అధికారి పుల్లయ్య లకు ఈ మేరకు వినతిపత్రం అందజేసినారు.శ్రీశైలం రిజర్వాయర్ నీటి లభ్యతపై అనుమానాలున్న ప్రస్తుత సందర్భంలో విద్యుత్ ఉత్పత్తి కంటే త్రాగునీటికి, తరువాత సాగునీటికి ప్రాధాన్యత ను ఇవ్వాలని, ఈ నేపథ్యంలోనే శ్రీశైలం రిజర్వాయర్ లో 875 అడుగుల పైన ఉన్నప్పుడే విద్యుత్ ఉత్పత్తిని చేపట్టాలని అధికారులకు సమితి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఎస్సార్ బీసీ కె.సి.కెనాల్, తెలుగుగంగ, హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టుల రిజర్వాయర్లకు తక్షణమే నీటిని విడుదల చేసి ఆయా ఆయకట్లకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.చట్టప్రకారం శ్రీశైలం రిజర్వాయర్ నుండి విద్యుత్ ఉత్పత్తికి వినియోగించాల్సిన కృష్ణా జలాలు నాగార్జున సాగర్ ఆయకట్టుకు కేటాయించింది 264 %ఎఎ% లు మాత్రమేనని, కానీ ప్రాజెక్టు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఈ చట్ట ఉల్లంఘన జరుగుతోందని, దీని వలన రాయలసీమ రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని, కావున శ్రీశైలం రిజర్వాయర్ నుండి కేవలం 264 టీఎంసీ లనే విద్యుత్ ఉత్పత్తి చేపట్టేలా చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేయాలని రాయలసీమ రైతాంగం డిమాండ్ చేస్తున్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళాలని అధికారులకు సమితి నాయకులు విజ్ఞప్తి చేశారు.

పూర్తిగా నిర్వీర్యమైన అలగనూరు, పాక్షికంగా దెబ్బతిన్న గోరుకల్లు రిజర్వాయర్ ల పునరుద్దరణ యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సమితి నాయకులు డిమాండ్ చేసారు.

తెలంగాణ రాష్ట్రం శ్రీశైలం ప్రాజెక్టు ఎడమగట్టు నుండి విద్యుత్ ఉత్పత్తి చేయకుండా నిలవరించడానికి రాయలసీమ ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సమితి నాయకులు ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

గుండ్రేవుల రిజర్వాయర్, సిద్దేశ్వరం అలుగు నిర్మాణాలపై ప్రభుత్వం ప్రతిపాదలకే పరిమితం అవుతోందని ప్రజల డిమాండ్ మేరకు ఈ రెండు ప్రాజెక్టల నిర్మాణాలను ప్రభుత్వం చేపడితే రాయలసీమలో కొంతవరకు కరువును నిర్మూలించడమేగాక, వలసలను అరికట్టవచ్చని సమితి నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు చేశారు.

ఈ కార్యక్రమాలలో కె.సి.కెనాల్ , తెలుగుగంగ, ఎస్సార్ బీసీ ఆయకట్టు ప్రాంతాల గ్రామ నాయకులు, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# శ్రీశైల జలాశయంలో నీటి లభ్యతను బట్టి సాగునీటి కాలువలకు నీటి విడుదల.

**-మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మత్తులకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి.**

**-జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి గుమ్మనూర్ జయరాంలు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 08:
వర్షాలు ఆలస్యంగా రావడం... శ్రీశైలం జలాశయంలో అనుకున్నంత నీటి పరిణామాలు లేకపోవడం.... ప్రస్తుత నీటి లభ్యత వివరాలను ప్రభుత్వానికి నివేదించి అనుమతి మేరకు ఉమ్మడి జిల్లాలోని సాగునీటి కాలువలకు నీటిని విడుదల చేస్తామని జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి గుమ్మనూర్ జయరాంలు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ అధ్యక్షతన ఉమ్మడి జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కర్నూలు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, టీచర్స్ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బ్రిజేంద్రనాథ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ లు వంగాల భరత్ కుమార్ రెడ్డి, బి.మహేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, ఏపీ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గిరిజ, మార్క్ఫెడ్ చైర్మన్ పి పి. నాగిరెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, జలవనరుల శాఖ ఎస్ఈలు రెడ్డి శేఖర్ రెడ్డి, వెంకటరమణ తదితర ప్రాజెక్టుల ఇంజనీర్లు అధికారులు పాల్గొన్నారు.




ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ కర్నూలు, నంద్యాల జిల్లాలలో ఖరీఫ్ 2023-24 సంవత్సరానికి శ్రీశైల జలాశయంలో నీటి లభ్యతను బట్టి ప్రభుత్వ అనుమతి మేరకు వివిధ సాగునీటి కాలువల ద్వారా పంటలకు నీటిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. శ్రీశైల జలాశయంలో ప్రస్తుతమున్న 863 అడుగుల నుండి 854 అడుగుల వరకు ఉన్న నీటిని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా డ్రా చేసుకునేందుకు సభ్యులు ప్రతిపాదించిన అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ మేరకు చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల ప్రాజెక్టుల నుండి వచ్చిన ఇన్ఫ్లో ఆధారంగా సాగునీటి కాలువలకు నీటిని వదలడం జరుగుతుందన్నారు.

కేసీ కెనాల్, తెలుగు గంగ, ఎస్ఆర్బిసి కాలువలకు ఉన్న నీటి వనరులనును సమానంగా వదులుతూ త్రాగునీటితో పాటు సాగునీటి కూడా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను మంత్రి ఆశించారు. ప్రస్తుతం తుంగభద్ర దిగువ కాలువకు వదిలిన నీటిని నిరంతరాయంగా కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో 10 టిఎంసిల నీటి నిల్వ ఉన్నప్పుడు మాత్రమే సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ కు నీటిని వదిలేలా చర్యలు తీసుకోవాలన్నారు. శివ భాష్యం సాగర్ ప్రాజెక్టు కింద ఆయకట్టుకు తక్షణమే నీటిని విడుదల చేయాలని మంత్రులు ఇంజనీరింగ్ అధికారులు ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ జిల్లాలోని మరమ్మతులకు గురైన చెరువులన్నింటినీ గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మైనర్ ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కుందూ నదిలో కలుస్తున్న వ్యర్థాలు, రసాయనాల నివారణకు ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ నివేదికను ప్రభుత్వానికి నివేదించామని కలెక్టర్ తెలిపారు. నీటి వనరుల లభ్యతను బట్టి రైతులు పంటలు వేసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కుందూ నదికి నీటిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ ఎస్ ఆర్ బి సి కాల్వలకు నీరు వదిలితే కనీసం పంట పొలాలకు ఉపయోగపడుతుందన్నారు.మద్దిలేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ సాగునీటి కాలువలకు బండ్ మరమత్తులు చేయకపోవడం వల్ల గత నాలుగు సంవత్సరాల నుండి 9 టియంసి ల నీటిని వృదా చేసుకుంటున్నామని. ఇప్పటికైనా మరమత్తులు చేయడానికి కావలసిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపి త్వరితగతిన పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని ఆర్థిక మంత్రి గారిని కోరారు. నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ మాట్లాడుతూ శివపురం చెరువుకు మరమత్తులు చేసిన బిల్లులు ఇప్పటికీ చెల్లించలేదని, అలాగే గోరుకల్లు రిజర్వాయర్ కు సంబంధించిన ఎటువంటి బిల్లులు కూడా ఇప్పటి వరకు చెల్లించబడలేదని తనకు పిర్యాదులు వస్తున్నట్లు మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో అన్ని ప్రాజెక్టుల సూపరింటెంట్ ఇంజనీర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## మరమ్మతులకు నోచుకోని

# కేసీ కాలువ

ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 8:
మహానంది మండలం బొల్లవరం గ్రామ సమీపంలో కేసీ కాలువ మరమ్మత్తులకు గత కొన్ని సంవత్సరాల నుంచి ఎలాంటి చర్యలు తీసుకోలేదని విశ్వాసనీయ సమాచారం. గతంలో ఆధునీకరణ పనులు చేపట్టిన నాసిరకంగా ఉండడంతో దెబ్బతిన్నట్లు తెలుస్తుంది. గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రకృతి వైపరీత్యాలు వరదల కారణంగా నల్లమల అడవి ప్రాంతం నుండి వచ్చే వరద నీరు గ్రామాన్ని చుట్టి ముట్టడంతో పాటు పంట పొలాలు మునిగిపోవడం మరియు ఎక్కువ అయిన నీరు కేసీ కాలువ కు సమాంతరంగా ప్రవహించిన సందర్భాలు కోకొల్లలు. స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లాస్థాయి అధికారులు పరిశీలించి రైతులకు న్యాయం చేసి కెసికాలు సంబంధించి మరమ్మతులు చేయించడంతోపాటు పంట పొలాలు మునగకుండా కేసీ కాలువ కట్ట తెగిపోకుండా చర్యలు తీసుకుంటామని రైతులకు వరదల సమయంలో హామీ ఇచ్చారు.. కొంతవరకు పనులు జరుగుతున్న కేసీ కెనాల్ కట్ట ఆధునీకరణ కు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వివాదాస్పదంగా మారింది. విపత్తు సమయాల్లో కేసీ కెనాల్ కట్ట తూర్పు వైపు బ్రిడ్జి సమీపంలో తెగితే గ్రామంలోకి కెసి కెనాల్ అధిక ఉధృతి నీటితోపాటు నల్లమల అడవి ప్రాంతం నుండి వచ్చే పాలేరు వాగు వరద నీరు వస్తే అప్పటి పరిస్థితి ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. పాలేరు వాగు వస్తే ఆ వరద నీరు గ్రామాన్ని చుట్టుముట్టి పంటలను ముంచెత్తుతుంది. కేసీ కెనాల్ కాలువకు సంబంధించిన భూమిని ఆక్రమించి నంద్యాల కేసీ కెనాల్ బ్రిడ్జ్ సమీపంలోని వ్యవసాయేతర అవసరాలకు ప్లాట్ల రూపంలో వినియోగించడంతో ఆ నీరు పంట పొలాలను ముంచెత్తుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు అనేది తెలియాల్సి ఉంది.

## వైద్య విద్యను పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 8:
వైద్య విద్యను వ్యాపారం చేయడం తగదని, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా సీట్ల తగ్గింపును రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రాంబాబు డిమాండ్ చేశారు.
స్థానిక జిల్లా కేంద్రంలోని పద్మావతి నగర్ సెంటర్ లో పీ డీ ఎస్ యూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీ డీ ఎస్ యూ)నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా తీసుకొచ్చిన జీవోలు 107, 108లు తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను వ్యాపార కేంద్రాలుగా మార్చే విధంగా జీవో నెం:107, 108లను తీసుకొచ్చింది. మెడికల్ సీట్ల భర్తీ విషయంలో వ్యాపారానికి తొత్తులుగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు కేటగిరీలుగా సీట్లను విభజించి, వాటిలో 50% సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్, ఎస్ఆర్ కేటగిరీలకు కేటాయించడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. కేవలం 25% సీట్లకు మాత్రమే రిజర్వేషన్ అమలు చేయడం సరికాదని,రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో వైద్య విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాల వారికి వైద్య విద్యను అందని ద్రాక్ష చేయడమే సిఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమా అని ప్రశ్నించారు. నూతన మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నామని ఆర్భాటంగా ప్రకటించడం మెడికల్ సీట్ల అమ్మకానికేనా అని అనారు. కేవలం డబ్బున్న వారికే వైద్య విద్య దొరుకుతుందని అన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు చేయడమంటే వ్యాపార దృక్కోణమేనాని వాపోయారు. వైద్య విద్యను వ్యాపారపరం చేయడానికేనా అని అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా సీట్ల తగ్గింపు విరమించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన జీవోలు 107, 108లను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ, కిరణ్,నతీష్,సందీప్ విద్యార్థులు పాల్గొన్నారు.






## ఇంటింటి సర్వే పూర్తి చేయాలి.

ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 8: ఈనెల 20 తేదీ నాటికి ఇంటింటి సర్వే బిఎల్వోలు పూర్తి చేయాలని మండల తహసిల్దార్ జనార్ధన్ శెట్టి బి ఎల్ వో లకు ఆదేశాలు జారీ చేశారు. మహానందిలోని తాసిల్దార్ కార్యాలయంలో బి ఎల్ వో మరియు పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామాల్లో బి ఎల్ ఓ ల పాత్ర కీలకమని అన్నారు. ప్రతి ఇంటికి తిరిగి అర్హులైన ఓటర్లను గుర్తించి ఓటరుగా నమోదు చేయాలని మార్పులు చేర్పులు ఉంటే వెంటనే సరిదిద్దాలని సూచించారు. అనర్హుల ఓట్లు ఉంటే వాటిని కూడా తొలగించాలన్నారు. ఏ ఒక్క అర్హుడైన ఓటరు పేరు నమోదు కాకున్నా పార్టీలకు అతీతంగా నమోదు చేయాలన్నారు. చనిపోయిన వారివి డబుల్ ఓటర్లు గుర్తించి తొలగించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని బిఎల్ఓ లను మరియు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మహానంది మండలంలో 12,798 గృహాలు ఉన్నట్లు తెలిపారు. 29వేల 512 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో 4,513 మంది పురుషులని 14,929 మంది మహిళలు మరియు పదిమంది ట్రాన్స్ జెండర్స్ ఓటర్లుగా 39 పోలింగ్ స్టేషన్లు ఉన్నట్లు తాసిల్దార్ జనార్దన్ శెట్టి పేర్కొన్నారు. గ్రామాల్లోని ప్రజలు సహకరించాలని తాసిల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి వీఆర్వోలు మరియు పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల బిఎల్వోలు పాల్గొన్నారు.

# చంద్రశేఖర్ రెడ్డిని అభినందించిన నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల.

ఆంధ్ర ప్రగతి నెల్లూరు ఆగస్టు 8:
నెల్లూరు రెడ్ క్రాస్ చైర్మన్ గా ఉంటూ ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించిన పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారిని అభినందించిన నంద్యాల రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల. త్వరలో నెల్లూరుకు నంద్యాల రెడ్ క్రాస్ బృందంఈరోజు నెల్లూరు వచ్చిన సందర్భంగా నెల్లూరు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఎమ్మెల్సీ పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్లఈ సందర్భంగా త్వరలో నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ కమిటీ ఆధ్వర్యంలో ఒక బృందం నెల్లూరులో రెడ్ క్రాస్ కార్యక్రమాల్ని పర్యవేక్షించడానికి అనుమతి ఇవ్వవలసిందిగా చంద్రశేఖర్ రెడ్డి కోరగా ఆయన సానుకూలంగా స్పందించి దాదాపు నెల్లూరు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో 13 ప్రాజెక్టులు విజయవంతంగా చేపడుతున్నామని మీ కమిటీ సభ్యులు మీ బృందము ఎప్పుడైనా వచ్చి చూసి వెళ్ళవచ్చని అనుమతించారు. అలాగే నంద్యాల జిల్లాలో రెడ్ క్రాస్ అభివృద్ధికి పలు సూచనలు సలహాలు అందజేసి అభివృద్ధికి అన్ని రకాల సహకారం ఇస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా దస్తగిరిని చంద్రశేఖర్ రెడ్డి దుశ్శాలువ తో సత్కరించారు.అలాగే దూదేకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెల్లూరు షేక్ సలీం నెల్లూరు వచ్చిన దస్తగిరిని కలిసి దుశాలువతో సత్కరించారు.



# కళ్యాణ లక్ష్మి పేదలకు వరం..

**--కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు ఆసరా..**

**- 26 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన..**

**-అలంపూర్ శాసన సభ్యులు డాక్టర్.వి.యం.అబ్రహం..**



ప్రతినిధి అలంపూర్:-కళ్యాణ లక్ష్మీ పేదలకు వరం అని అలంపూర్ శాసన సభ్యులు డాక్టర్.వి.యం.అబ్రహం అన్నారు.మంగళ వారం రోజు మానవ పాడు మండల పరిధిలోని వివిధ గ్రామాల వారికి 26 మంది లబ్ధిదారులకు 2,603,016/- లక్షల రూపాయల గాల కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన అలంపూర్ శాసన సభ్యులు డాక్టర్.వి.యం.అబ్రహం..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కళ్యాణ లక్ష్మీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు సంక్షేమ పథకాల పితామహుడని ఆయన కొనియాడారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని అన్నారు. పేదల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని...దీనిలో భాగంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలకు సొంత మేనమామగా, అన్నగా ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిళ్ల భారాన్ని తగ్గిస్తున్నారని ఆయన అన్నారు. ఆడబిడ్డ వివాహానికి ఆర్థికంగా ఆదుకొని ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని అన్నారు. ప్రతీ పేదింటి ఆడబిడ్డకు పెళ్లికానుకగా 1,00,116 /- ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ సర్కార్ అని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన ఇలాంటి పథకాలు గతంలో ఏ ప్రభుత్వాలు కూడా అమలు చేయలేదని...కేవలం బీఆర్ఎస్ సర్కార్ మాత్రమే అమలు చేస్తున్నదని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆస్పతుల్లో ప్రసవం, కేసీఆర్ కిట్ మొదలుకొని ఆడపిల్ల పెండ్లి చేసేవరకు ఇంట్లో పెద్దన్నగా ఎంతో మంది పేద కుటుంబాలకు అండగా కేసీఆర్ నిలిచారని అన్నారు.ఈ పథకాలతో రాష్ట్రవ్యాప్తంగా వేల కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత కేసీఆర్ కే దక్కుతున్నదని అన్నారు. కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాలు అమల్లోకి వచ్చిన తర్వాత బాల్య వివాహాల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు మరియు %దీ=ూ% పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు




# అన్ని గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

(అలంపూర్ ఆగస్టు 8 మానవ పాడు మండలం కేంద్రంలో 95 లక్షల రూపాయల తో %=ఒదీ% రోడ్ డబల్ సీసీ రోడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన అలంపూర్ శాసన సభ్యులు డాక్టర్.వి.యం.అబ్రహం అనంతరం బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పులా మాల వేసి నివాళులు అర్పించారుఈ సదర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ
పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యంసీఎం కేసీఆర్ అభివృద్ధి పాలన యావత్ దేశానికే ఆదర్శం గ్రామాలు సుందరీకరణ, అభివృద్ధి లక్ష్యంగా సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ పనులు నాణ్యతతో త్వరగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు.టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అలంపూర్ నియోజక వర్గం దిన దినాభివృద్ధి చెందుతున్న తరుణంలో.. అందుకు తగిన విధంగా గ్రామాలను రూపందించు కోవడంలో అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ నాయకులూ రాజకీయాలకు అతీతంగా ముందుకు రావాలని అని ఆయన పిలుపునిచ్చారు మండల కేంద్రాలల అభివ్రుది కి సీఎం కేసీఆర్ 15 లక్షల రూపాయలు ఒక్కక గ్రామ పంచాయతీ కి అభివ్రుది 10 లక్షల రూపాయలు త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు మరి కొద్ది రోజులునే ఆ నిధులు కూడా మంజూరు అవుతాయని మరింత సుందర గ్రామాలను తీర్చిదిద్దుకుని భావితరాలకు అద్భుతమైన గ్రామాలను అందించడం సాధ్యమవుతుందన్నారు అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని పట్టణాలు గ్రామాలు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారు అని తెలిపారు. అలంపూర్ నియోజక వర్గనీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత నాదే అని ఆయన అన్నారు.పట్టణలో గ్రామంలో పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి షాదీముబారక్, ఆసరా పెన్షన్లు, అమ్మఒడి, కేసీఆర్ కిట్, దళిత బంధు, వంటి మరెన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్రానికే దక్కుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మిగనూరులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.



ఆంధ్ర ప్రగతి ఎమ్మిగనూరు ఆగస్టు 8:
ఎమ్మిగనూరు పట్టణంలోని తిరుమల నగర్ లో వలసిన శ్రీ వేంకటసాయి మందిరం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు తెలుగు అధ్యాపకులు డాక్టర్ గొంగళ నల్లారెడ్డి శ్రీమద్రామాయణముపై ప్రవచించారు. సీతారాముల దాంపత్యం మానవాళికి ఆదర్శం అనే అంశంపై సుదీర్ఘంగా ఉపన్యసించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ ఈ నేలపై నదులు పర్వతాలు ఉన్నంతవరకు శ్రీమద్రామాయణము భూమిపై ప్రచారంలో ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వ్యవస్థాపకులు యు.శ్రీనివాసులు, కె.వి.వరప్రసాద్, ప్రధానార్చకులు ఆర్.మల్లిఖార్జున, టి.విజయరావు, బి.వెంకటేష్ , వి.రాముడు, జె.శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ బి.భాస్కరరెడ్డి, యు.కె.శాంతి, జి.సంధ్య,జి.శ్రీదేవి, యు.ఎం.సంధ్య, జె.లక్ష్మీ, వి.జయలక్ష్మీ, భుజంగనాథ్ చంద్రకళ,జి.మంజుల, కె.హారతి, పి.జి.జ్యోతి, ఎం.గౌరమ్మ,వై.ప్రభాకర్, నాగేశ్వరరావు, వాణిశ్రీ, సుజాత, గణేశ్,తిమ్మప్పతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 8:
నంద్యాల పట్టణంలో ఆదివారం నాడు నిర్వహించిన జిల్లా జూనియర్ బాలుర షూటింగ్ బాల్ జట్టు ఎంపికలలో ఎస్.వి.ఆర్ కాలేజ్ విద్యార్థులు పాల్గొని అత్యంత క్రీడా ప్రతిభ నైపుణ్యాన్ని కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికైనట్టు మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ కుమార్ ప్రిన్సిపల్ దినేష్ కుమార్ రెడ్డి తెలిపారు. తమ కళాశాల నుంచి దీక్షిత్ , ముక్తానంద జిల్లా జట్టుకు ఎంపికై రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలని అభినందిస్తూ హర్షం వెలిబుచ్చారు విద్యార్థులు కృషిచేసిన ఫిజికల్ డైరెక్టర్ కిరణ్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# గంజాయి,గుట్కా మత్తు పదార్థాలను అరికట్టాలి.

ఆంధ్ర ప్రగతి పాణ్యం ఆగస్టు 8:
పాణ్యం మండలంలో విద్యార్థులు, యువత భవిష్యత్తును కాలరాస్తున్న గంజాయి,గుట్కా,మత్తు పదార్థాలను అరికట్టాలని కోరుతూ ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి బత్తిని ప్రతాప్ వనము వెంకటాద్రి,పాణ్యం పోలీస్ స్టేషన్ ఎస్ఐ అశోక్ గారికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాణ్యం మండలంలో గంజాయి గుట్కా తాంబా కు ,మత్తుకు విద్యార్థులు, యువత బానిసలుగా మారుతున్నారన్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపుగా 75% యువకులకు మత్తుపదార్థాలు చేరువవుతున్నాయని వాటిని అరికట్టాల్సిన బాధ్యత పోలీసు వారిదని స్కూల్లో కళాశాలలో చదివే విద్యార్థులు ఎక్కువగా వీటికి బానిసలు అవుతున్నారని తెలిపారు. మత్తు పదార్థాలు సేవిస్తున్న యువకులను పట్టుకొని వారికి ఎలా మత్తు పదార్థాలు అందుతున్నాయో విషయాలను సేకరించి కట్టడి చేయాలని కోరారు. విద్యార్థులకు కళాశాలలో పాఠశాలల అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు.అలాగే పాణ్యం మండల కేంద్రం లో ప్రతి షాప్, హెూటల్ లు క్షుణ్ణంగా పరిశీలించి దొరికిన షాప్ లు వెంటనే సీన్ చేసి వారిపైన కేసులు నమోదు చేసి కఠినంగా శిక్ష పడేలా చెయాలని వారు కోరారు ఈ కార్యక్రమం లో సీఐటీయూ కార్యకర్తలు శ్రీకాంత్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

